విలేకరులు కావలెను

మనవార్త దినపత్రిక లో
పనిచేయుటకు విలేకరులు కావలెను
తెలంగాణ రాష్ట్రంలో అన్ని జిల్లాల వారీగా
స్టాఫ్ రిపోర్టర్స్, మరియు నియోజక వర్గాల
వారిగా మండల స్థాయి రిపోర్టర్లు కావలెను
Cell: 9247819181
8309605189



TITLE Code TEL TEL12230


మన వార్త
ప్రజాగళానికి అక్షర రూపం
MANA VAARTHA





హైదరాబాద్,కరీంనగర్,పెద్దపల్లి,రాజన్న సిరిసిల్ల సోమవారం 19 ఆగస్టు 2024 పేజీలు : 4 వేల : 2.00


## యాదగిరిగుట్ట లక్ష్మీ నరసింహ స్వామి వారి ఆలయంలో భక్తుల రద్దీ



**మన వార్త** యాదగిరిగుట్ట లక్ష్మీ నరసింహ స్వామి వారి ఆలయంలో భక్తుల రద్దీ కొనసాగుతున్నది. ఆదివారం సెలవు దినం కావడంతో స్వామి వారిని దర్శించు కునేందుకు భక్తులు పోటెత్తారు. దీంతో క్యూలైన్లు పూర్తిగా నిండిపోయాయి. ఉచిత దర్శనానికి రెండు గంటల సమయం ప్రత్యేక దర్శనానికి గంట సమయం పడుతుందని ఆలయ అధికారులు తెలిపారు. భక్తుల రద్దీ పెరగడంతో అధికారులు ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. భక్తులకు ఎలాంటి ఇంబ్బంది కలుగకుండా చూస్తున్నారు.

## సర్వాయి పాపన్న గౌడ్ పేరు జనగామ జిల్లాకు పెట్టాలీ




**-బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్..**


**మన వార్త** రాజ్యాధికారం కోసం పాటుపడిన మహానుభావుడు సర్వాయి పాపన్న గౌడ్ అని చెప్పారు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్. దేశ స్వాతంత్ర్యం, తెలంగాణలో ఉన్న నిరంకుశ పాలనకు వ్యతి రేకంగా పోరాటం చేశారన్నారు. పాపన్న ఆశయాలను కొనసాగించాలన్న సంకల్పంతో గౌడన్నల సంక్షేమానికి కేసీఆర్ కృషి చేశారని తెలిపారు. సర్వాయి పాపన్న మహానీయుడి విగ్రహం ట్యాంక్ బండ్ పై ఏర్పాటు చేసి, జనగామ జిల్లాకు అతని పేరు పెట్టాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు కేటీఆర్. సర్వాయి పాపన్న జయంతి సందర్భంగా సిరిసిల్ల శాంతినగర్ బైపాస్ రోడ్డులోని ఆయన విగ్రహానికి పూల మాలలు వేసిన అంజలి ఘటించారు కేటీఆర్.

## గొప్ప మనసు చాటుకున్న
### కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్...



**మన వార్త** కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ గొప్ప మనసు చాటుకున్నారు. నిర్మల్ జిల్లాలో తల్లి అంత్యక్రియల కోసం చిన్నారి దుర్గ భిక్షాటన చేసిన వార్తలపై స్పందించారు. ఆదివారం సాయంత్రం స్థానిక ఎమ్మెల్యే రామారావుకు ఫోన్ చేశారు. చిన్నారి విద్యాభ్యాసం పూర్తయ్యే వరకు అండగా ఉంటానని బండి సంజయ్ హామీ ఇచ్చారు. మరోవైపు చిన్నారికి ఆర్థిక సాయంతో పాటు వసతి కల్పిస్తామని ఎమ్మెల్యే రామారావు భరోసా ఇచ్చారు. అనంతరం కేటీఆర్ పిలుపుతో బీఆర్ఎస్ శ్రేణులు భారీగా చిన్నారి వద్దకు వెళ్లి విరాళాలు అందజేశారు. నిర్మల్ తానూర్ మండలం బేల్తరోడ గ్రామానికి చెందిన దుర్గ వయసు 11 సంవత్సరాలు. కొన్ని నెలల క్రితం ఆమె తండ్రి అనారోగ్యంతో చనిపోయాడు. ఇప్పుడు తల్లి గంగామణి కూడా ఆత్మహత్య చేసుకుంది. ఆ చిన్నారికి ఉన్న ఒకే ఒక్క ఆధారమైన తల్లి కూడా చనిపోవడంతో పాప ఒంటరిగా మిగిలింది. తల్లి అంత్యక్రియలకు సాయం చేసేందుకు అయిన వాళ్లు అంటూ ఎవరూ లేరు. దీంతో చేసేదేం లేక తల్లి అంత్యక్రియల కోసం చిన్నారి భిక్షాటన చేసింది. దీనికి సంబంధించిన ఫొటోలు, వీడియోలు సోషల్ మీడియాలో వైరల్ కావడంతో ప్రముఖులు స్పందించారు. ఈ క్రమంలోనే బండి సంజయ్ స్పందించి చిన్నారి బాధ్యతలు తీసుకుంటానని హామీ ఇచ్చారు.

# మంకీపాక్స్ వైరస్‌పై
## ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ సమీక్ష...



**మన వార్త** మంకీపాక్స్ వైరస్‌పై ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ ఆదివారం సమీక్ష జరిపారు. ఈ వైరస్‌పై గ్లోబల్ ఎమర్జెన్సీ నేపథ్యంలో దేశంలో తీసుకోవల్సిన చర్యల గురించి ఉన్నతాధికారులతో , నిపుణులతో ఆయన చర్చించారు. ఆఫ్రికాలోని పలు దేశాలలో ఈ వైరస్ ఇప్పుడు ఎంపాక్స్‌గా నెలకొంది. పొరుగున ఉన్న పాకిస్థాన్‌లో కూడా కొన్ని కేసులు తలెత్తాయి. ఈ నేపథ్యంలో తీసుకోవల్సిన జాగ్రత్త చర్యల గురించి ఉన్నతాధికారులతో సమీక్షించారు. ఆదివారం ప్రధాని మోడీ కీలక ఆదేశాల మేరకు పిఎం ముఖ్యకార్యదర్శి పికె మిశ్రా అధ్యక్షతన ఉన్నత స్థాయి సమావేశం నిర్వహించారు. ముందుగా వైరస్ జాడలపై సరైన పర్యవేక్షణ పెట్టాలి. ఆసుపత్రులలో స్క్రీనింగ్ పద్ధతులను బలోపేతం చేయాల్సి ఉందని నిర్ణయించారు. విమాన ప్రయాణికుల రాకపోకల నేపథ్యంలో ఎయిర్‌పోర్టుల్లో , ఇదే క్రమంలో రైల్వేస్టేషన్లలో పర్యవేక్షక ఏర్పాట్లపై సమీక్షించారు. ఇప్పటికైతే దేశంలో మంకీపాక్స్ కేసులు ఏమీ లేవు. దేశంలో ఈ వైరస్ విస్తరించే అవకాశాలు తక్కువే అని నిర్ధారించారు. అయితే తగు విధంగా ముందు జాగ్రత్త చర్యలు చేపట్టడం మంచిదని నిర్ణయించారు. ప్రదాని మోడీ ఎప్పటికప్పుడు పరిస్థితిని తగు విధంగా పర్యవేక్షిస్తున్నారని పికె మిశ్రా తెలిపారు. ఈ వైరస్ లక్షణాలు , వ్యాప్తి క్రమం వంటి వాటిపై రాష్ట్రాల వారిగా వ్యాధుల నియంత్రణ విభాగం నుంచి తగు సూచనలు వెలువరించారు. దీనికి సంబంధించి మెడికల్ హెల్త్ సర్వీసెస్ డైరెక్టర్ జనరల్ వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఇందులో రాష్ట్రాల నుంచి మొత్తం మీద 200 మంది వరకూ ప్రతినిధులుగా పాల్గొన్నారని వెల్లడైంది. 2022లో మంకీపాక్స్ తలెత్తిన నాటి నుంచి ప్రపంచవ్యాప్తంగా చూస్తే 99,176 మంకీ పాక్స్ కేసులు నమోదు అయినట్లు ప్రపంచ ఆరోగ్య సంస్థ తెలిపింది. ఈ వైరస్‌తో మృతుల సంఖ్య 200 మందికి పైగా చనిపోయారు. ఆఫ్రికా దేశాలలోనే ఎక్కువ మరణాలు ఉన్నాయి. అంతర్జాతీయ విమానాశ్రయాలలో రాకపోకల దశలో సరైన టెస్టులు నిర్వహించడం పై దృష్టి పెట్టనున్నాయి.

## కులగణన చేపట్టిన తర్వాతే స్థానిక సంస్థల ఎన్నికలు...



**మన వార్త** రవీంద్ర భారతిలో సర్వాయి పాపన్న జయంతి కార్యక్రమం నిర్వహించారు. ఈ వేడుకలో ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క పాల్గొని మాట్లాడారు. భవిష్యత్ తరాలకు సర్వాయి పాపన్న స్ఫూర్తి గాథలు తెలియాలన్నారు. ఆయన స్వగ్రామాన్ని పర్యాటక ప్రదేశంగా తీర్చిదిద్దుతామని చెప్పారు. పాపన్న గౌడ్ పర్యాటక కేంద్రానికి రూ. 4.70 కోట్లు కేటాయించినట్లు వివరించారు. ఈ కార్యక్రమానికి హాజరైన మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ.." కులగణన చేపట్టిన తర్వాతే స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహిస్తాం. కులగణనపై ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంది. 2 లక్షల మంది గీత కార్మికులకు సేఫ్టీ కిట్లు అందిస్తాం. సర్వాయి పాపన్న జీవితం మనందరికీ ఆదర్శం. చరిత్రలో నిలిచిపోయేలా సర్వాయిపేట కోటను అభివృద్ధి చేస్తాం. కుల వృత్తుల శిక్షణకు స్కిల్ వర్సిటీలో స్థానం ఉంటుంది" అని పేర్కొన్నారు.

## అక్రమ నిర్మాణాలపై హైడ్రా అధికారులు దూకుడు...



**మన వార్త** అక్రమ నిర్మాణాలపై హైడ్రా అధికారులు దూకుడుగా వ్యవహరిస్తున్నారు. అక్కడున్న నిర్మాణం ఎవరిది, అవతల ఉన్న వారు ఎంత పెద్ద వారు అని కూడా చూడట్లేదు. సీఎం రేవంత్ రెడ్డి ఆదేశాలతో హైడ్రా అధికారులు దూసుకుపోతున్నారు. ఎక్కడ అక్రమ నిర్మాణాలు కనిపిస్తే అక్కడ కూల్చివేసేస్తున్నారు. ఇప్పుడు హైడ్రా సెగ గండిపేట్‌కు తగిలింది. గండిపేట్ మండల పరిధిలో అక్రమంగా చేపట్టిన నిర్మాణాలను కూల్చేస్తున్నరు. ఆదివారం గండిపేట్ చెరువు ఖానాపూర్‌లో ఎఫ్‌టీఎల్, బఫర్ జోన్ల పరిధిలోని సర్వే నెంబర్ 233/2 లో నిర్మించిన ప్రహారీగోడలు, సర్వే నెంబర్ 246 సర్వే నెంబర్ ఓఆర్ఓ స్పోర్ట్స్ లో నిర్మాణాలు, నార్సింగి మున్సిపాలిటీ పరిధిలోని గండిపేట్ చెరువులోని సర్వే నెంబర్ 63లో అక్రమ నిర్మాణాలను, ఎఫ్‌టీఎల్ పరిధిలోని పాలమూరు గ్లో అనే హోటల్ నిర్మాణాలను అధికారులు కూల్చివేశారు. సర్వే నెంబర్ 246 లో అక్రమ నిర్మాణంపై ఓ మహిళ ఎన్‌జీటీ కింద కోర్టును ఆశ్రయించినట్లు విశ్వసనీయ సమాచారం. ఉదయం నుంచే టౌన్‌ప్లానింగ్, ఇరిగేషన్, జలమండలి అధికారులు కూల్చివేతలు చేపట్టగా పోలీసు శాఖ భారీ బందోబస్తును ఏర్పాటు చేసింది. దీంతో నిర్మాణదారులు హైడ్రా అధికారులతో వాదనకు దిగినా వారిని లెక్క చేయకుండా కూల్చివేతల ప్రక్రియను నిర్వహించారు. గండిపేట్ మండల పరిధిలో గత ప్రభుత్వ హయాంలో అడ్డగోలుగా నిర్మాణాలను చేపట్టారు. ఎఫ్‌టీఎల్, బఫర్‌జోన్లు, ఎండోమెంట్, పార్కు స్థలాలు, ప్రభుత్వ స్థలాలు, రోడ్లు, చెరువు, నాలాలు కబ్జాలు చేపట్టి నిర్మాణాలు చేపట్టేవారు. హైడ్రాను ఏర్పాటు చేసి కూల్చివేతలు చేపట్టడంతో ప్రస్తుతం అక్రమ నిర్మాణాలు చేపట్టే వారి గుండెల్లో రైళ్లు పరిగెడుతున్నాయి. హైడ్రా అధికారులు ఎప్పుడు వచ్చి తమ నిర్మాణాలను కూల్చివేస్తారోనని కునుకు పట్టడం లేదని నిర్మాణదారులు ఆందోళన చెందుతున్నారు. వేచి చూడాలి మరి గండిపేట్ మండల పరిధిలో ఇంకెన్ని అక్రమ నిర్మాణాలను గుర్తించి కూల్చివేస్తారోనని.


మన వార్త
ప్రజాగళానికి అక్షర రూపం
MANA VAARTHA
epaper
చదవడానికా QR కోడ్‌ను
స్కాన్ చేయండి
http://manavaartha.net
MANA VAARTHA


## కేటీఆర్ మాటలపై మంత్రి సీతక్క కౌంటర్...



బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో మహిళలపై జరిగిన దాడులపై కూడా మహిళా కమిషన్‌కు కేటీఆర్ ఫిర్యాదు చేస్తే బాగుంటుందని మంత్రి సీతక్క కౌంటర్ ఇచ్చారు."రాష్ట్రంలో 2014 - 23 మధ్య మహిళలపై దాడుల డేటా మొత్తం నా దగ్గర ఉంది.. కావాలంటే కేటీఆర్‌కు ఆ డేటా ఇస్తా. మహిళా కమిషన్‌ను మేం కూడా కలుస్తాం" అని సీతక్క చెప్పారు. యథాలాపంగా మాట్లాడా అంటూనే వాళ్ల పార్టీ ఎమ్మెల్యేలతో కేటీఆర్ తిట్టిస్తున్నాడు. రుణమాఫీ చేతగాని ప్రభుత్వం బీఆర్ఎస్.. మేము పూర్తిగా రుణమాఫీ చేయకముందే విమర్శలు ఎందుకు? అంటూ సీతక్క దుయ్యబట్టారు. తెలంగాణ ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు కాంగ్రెస్ ప్రభుత్వం ఉచిత ప్రయాణ సౌకర్యం అందిస్తున్న సంగతి తెలిసిందే. అయితే బస్సుల్లో బ్రేక్ డాన్స్ లు, రికార్డింగ్ డాన్స్ లు చేసుకోవచ్చంటూ కేటీఆర్ చేసిన వ్యాఖ్యలు రాజకీయంగా దుమారం రేపాయి. తెలంగాణ మహిళల పట్ల అభ్యంతరకర వ్యాఖ్యలు చేశారంటూ కేటీఆర్‌పై కాంగ్రెస్ మంత్రులు తీవ్రస్థాయిలో మండిపడుతున్నారు.



## వైద్య విద్యార్థి నీ రేప్ చేసి వారిని బహిరంగంగా ఉరితీయాలని
# ప్రభుత్వాన్ని డిమాండ్ చేసిన సిపిఎం నాయకులు




**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఆగస్టు 18 (మన వార్తా ప్రతినిధి)** పశ్చిమ బెంగాల్ రాష్ట్రంలోని కలకత్తా నగరంలో డాక్టర్ వైద్య విద్యార్థిని అత్యాచారం ఘటనకు బాధితులను ఉరితీయాలని సిపిఎం పార్టీ మండల నాయకులు బచ్చలకూర శ్రీనివాసరావు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కలకత్తా ఘటన అత్యంత దారుణమని ఇప్పటివరకు బాధ్యతలను గుర్తించే పోవడం సోషనియమన్నారు నారాయణో హరి అని చెప్పుకుంటున్న భారత దేశంలో వైద్యులకు రక్షణ లేకుండా పోవడం చాలా బాధాకరమన్నారు, ఫాస్ట్ ట్రాక్ కోర్టును ఏర్పాటు చేసి నిందితులను బహిరంగ ఉరితీయాలని శాఖ సెక్రెటరీ కొంపల్లి ఐలయ్య, ఉడుగుల శ్రీకాంత్, గంగయ్య, రమాదేవి, పాపమ్మ, పద్మ, భగీరథ, మహేశ్వరి,మహిళలు తదితరులు పాల్గొన్నారు,

# బోర్డు తిప్పేసిన మరో సాఫ్ట్ వేర్ కంపెనీ




**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఆగస్టు 18 (మన వార్త ప్రతినిధి )** హైదరాబాద్ లో మరో సాఫ్ట్‌వేర్ కంపెనీ బోర్డు తిప్పేసింది. మాదాపూర్‌లోని అయ్యప్ప సొసైటీ 100 ఫీట్ రోడ్డులో 'ఫ్రైడే అప్ కన్సల్టెన్సీ' కంపెనీ ఏర్పాటు చేసింది. దాదాపు 200 నిరుద్యోగుల నుంచి రూ.1,50,000 వసూలు చేసింది. ట్రైనింగ్ ఇచ్చి ఉద్యోగం ఇస్తామని కంపెనీ ప్రతినిధులు నమ్మించారు. కార్యాలయానికి తాళం వేయడంతో గ్రహించిన బాధితులు మోసపోయామని లబోదిబో మంటున్నారు. ఈ ఘటనపై మాదాపూర్ పీస్ లో ఫిర్యాదు చేశారు. అలాగే ఈ సంస్థకు విజయవాడ, బెంగుళూరులో బ్రాంచ్లు ఉన్నట్లు సమాచారం.

# పాపన్న గౌడ్ విగ్రహ ప్రతిష్టాపనకు భూమి పూజ



**జహీరాబాద్, ఆగష్టు 18 (మన వార్త ప్రతినిధి టి అశోక్ కుమార్):** బహుజన వీరుడు శ్రీ శ్రీ శ్రీ సర్దార్ సర్వాయి పాపన్న మహారాజ్ గౌడ్ 374 వ జయంతి ని పురస్కరించుకుని, జహీరాబాద్ నియోజకవర్గ కేంద్రంలో గౌడ సంఘం ఆధ్వర్యంలో పాపన్న గౌడ్ చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాలులు అర్పించారు. జహీరాబాద్ పట్టణం యంఆర్ హెచ్ఎస్ ఎదురుగా గల అల్గోల్ మూల మలుపు రోడ్డు లో సర్దార్ సర్వాయి పాపన్న చిత్ర పటం ఏర్పాటు చేసి జయంతి కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం పాపన్న గౌడ్ విగ్రహ ప్రతిష్టాపన కు అక్కడే భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా జహీరాబాద్ గౌడ్ సంఘం నాయకులు మాట్లాడుతూ సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ బహుజన వీరుడని, హక్కుల సాధనకు పాపన్న గౌడ్ పోరాట పటిమ బహుజనులకు మార్గదర్శకమని అన్నారు. ఈ కార్యక్రమంలో గౌడ్ సంఘం అధ్యక్షులు శ్రీనివాస్ గౌడ్, మున్సిపల్ మాజీ చైర్మన్ మురళీ కృష్ణ గౌడ్, ఇ విఠల్ గౌడ్, ప్రభు గౌడ్, రాజు గౌడ్, లక్ష్మణ్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

# చట్టసభల్లో కమ్యూనిస్టుల ప్రతినిధ్యాన్ని ప్రజలు కోరుకుంటున్నారు



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఆగస్టు 18( మన వార్తా ప్రతినిధి )** ఉత్సాహంగా సీపీఐ భద్రాద్రి జిల్లా నిర్మాణ సమావేశంకొత్తగూడెంభారత కమ్యునిస్ట పార్టీ(సీపీఐ) భద్రాద్రికొత్తగూడెం జిల్లా నిర్మాణ కౌన్సిల్ సమావేశం జిల్లా కార్యవర్గ సభ్యులు సలిగంటి శ్రీనివాస్ అధ్యక్షతన ఆదివారం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా సీపీఐ రాష్ట్ర కార్యదర్శి, కొత్తగూడెం శాసనసభ్యులు కూనంనేని సాంబశివరావు హాజరై అరుణ పతాక ఆవిష్కరణ చేసి, ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు భాగం హేమంతరావు, జిల్లా కార్యదర్శి ఎస్.కె సాబీర్ పాషా, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బి అయోధ్య మరియు జిల్లా కార్యవర్గ సభ్యులు, సమితి సభ్యులు, ప్రజాసంఘాల జిల్లా బాధ్యులు, మండల, పట్టణ కార్యదర్శులు హాజరయ్యారు

## ప్రజాస్వామ్యాన్ని రక్షిద్దాం భారత రాజ్యాంగాన్ని కాపాడుకుందాంరాజ్యాంగ
# రిజర్వేషన్లను పరిరక్షించుకుందాం...



**(గంభీరావుపేట ఆగస్టు 18 మన వార్త ప్రతినిది)** ఈరోజు గంభీరావుపేట మండలం కేంద్రంలో అంబేద్కర్ విగ్రహం వద్ద నిరసన కార్యక్రమం మాల మాహనాడు ఆఫ్ ఇండియా రాజన్న సిరిసిల్ల జిల్లా అధికార ప్రతినిధి పిట్ల రఘు మాట్లాడుతూ తేదీ1 /8/2024న సుప్రీంకోర్టు ధర్మసనం ఏడుగురి తో కూడిన బెంచ్ 6:1 నిష్పత్తిలో భారత రాజ్యాంగంలోని ఆర్టికల్ 341 కీ వ్యతిరేకంగా రాష్ట్ర ప్రభుత్వాలకు అధికారం కలిపిస్తూ ఆదేశాలు జారీచేసిన ఎస్సీ ఎస్టీ వర్గీకరణ ఇచ్చిన అప్రజాస్వామిక రాజ్యాంగ విరుద్ధమైన తీర్పును నిరసిస్తూ తేదీ 21 8 2024 తారీఖున దేశవ్యాప్త భారత్ బంద్ ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి పిలుపు మేరకు రాజన్న సిరిసిల్ల జిల్లాలో వాణిజ్య సంస్థలు దుకాణదారులు స్వచ్ఛందంగా బంద్ చేయాలని పిలుపునివ్వడం జరుగుతుంది ఈ కార్యక్రమంలో దోసల శంకర్ దోసల రామచంద్రం బరిగేల బాబు దోసల శ్రీకాంత్ దాసరి చంద్రం వీర్నపల్లి నరసింహులు తదితరులు పాల్గొన్నారు

# ఘనంగా సర్వాయి పాపన్న జయంతి వేడుకలు..



**జమ్మికుంట, ఆగస్టు 18( మన వార్త ప్రతినిధి):** సర్దార్ సర్వాయి పాపన్న 374వ జయంతి సందర్భంగా సర్వాయి పాపన్న గీత కార్మిక మండల అధ్యక్షుడు పూదరి విజయ్ ఆధ్వర్యంలో పట్టణంలోని స్థానిక గాంధీ చౌరస్తాలో గౌడ కులస్తులు పావన్న చిత్రవటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.అనంతరం కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బహుజనుల కోసం కొట్లాడిన గొప్ప వ్యక్తి సర్వాయి పాపన్న అని, గోల్కొండ కోటపై జెండా ఎగరేసిన గొప్ప వ్యక్తి సర్వాయి పాపన్న అని చెప్పారు.పాపన్న ఆశయాలను ముందుకు తీసుకువెళ్లడంలో మా వంతు పాత్ర మేము కొనసాగిస్తామని,గౌడ కులస్తుల సమస్యల పరిష్కారానికి,గౌడ కులస్తులు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి వారి సమస్యల పరిష్కారానికి కృషి అయ్యేలా చేస్తామని అన్నారు.ఈ కార్యక్రమంలో సర్వాయి పాపన్న గీత కార్మిక మండల ఉపాధ్యక్షుడు పూదరి శ్రీనివాస్ గౌడ్,మండ రాజయ్య గౌడ్,సహకార సంఘం సొసైటీ అధ్యక్షుడు గట్టు శ్రీనివాస్ గౌడ్,పూదరి శ్రీనివాస్ గౌడ్,డైరెక్టర్లు,గీత కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# మల్లన్న సాగర్ ముంపు గ్రామంలో సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 374వ జయంతి వేడుకలు



**-కల్లుగీత కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు పల్లిపేట కనుక గౌడ్**

**గజ్వేల్ ఆగస్టు18(మన వార్త ప్రతినిధి జీ మురళి)** సిద్దిపేట జిల్లా గజ్వేల్ పట్టణంలోని కాలని(మల్లన్న సాగర్ ముంపు గ్రామాలైన కల్లుగీత కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు పల్లిపేట కనుక గౌడ్ ఆధ్వర్యంలో శ్రీ సర్దార్ సర్వాయి పాపన్న మహారాజ్ 374వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా పల్లిపేట కనుక గౌడ్ మాట్లాడుతూ బహుజన శ్రామిక రాజ్య స్థాపన కోసం గౌడ కుల పోరాట యోధునికి దక్కిన ఆ అరుదైన గౌరవాన్ని వేడుక గా గ్రామ గ్రామాన కీత కార్మికుల ఘనంగా జరుపుకుంటున్నామని తొలి తెలుగు బహుజన చక్రవర్తి గౌడ జాతిరత్నం ఆవీరుడు చత్రపతికి సమకాలీనుడు మొగులయ్యలకు సింహ స్వప్నం నవాబులపై తిరగబడిన యోధుడు 30 రాజ్యాలను జయించిన ధీరుడు ఔరంగా జేబులు అడలెత్తించిన బహుజన వీరుడు పదివేల ఎకరాల పాంచిన భూదాత నమ్మకద్రోహి వల్ల ఆత్మబలిదానం బహుజన కులాల పోరాట యోధుడు తిరుగులేని విప్లవ వీరుడైన సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ ఏకకరణం చేతినొ రావాల్సిన పేరు గౌరవం గుర్తింపు దక్కలేదు మరాట యోధుడు చత్రపతి శివాజీకి నమకాలీనుడైన ఆయన గౌడులు సగర్వంగా చెప్పుకోనే చరిత్ర మరిచిన జాతి ముద్దుబిడ్డ పుట్టినరోజు సందర్భంగా 374వ జయంతి ఉత్సవాలను ఘనంగా జరుపుకుంటామని అధ్యక్షులు పల్లిపేట కనుక గౌడ్. అన్నారు ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారిలో ఆర్ అండ్ కాలనీ వేములగట్టు గౌడ సంఘం అధ్యక్షులు అనుమల కాడి యాద గౌడ్ సోషల్ మీడియా కన్వీనర్ అనుమల కాడి నవీన్ గౌడ్ దొడ్ల కనక గౌడ్ తాళ్లపల్లి శ్రీను గౌడ్ చిన్నలి యాద గౌడ్ పల్లిపేట భాను గౌడ్ దమ్మి పర్శ గౌడ్, దమ్మి నవీన్ గౌడ్ దొడ్ల చందు గౌడ్ గడ్డమీద రాజు గ్రామ మాజీ ఎక్స్ సర్పంచ్ గణపురం నరసింహులు మాజీ ఉప సర్పంచ్ పెద్ది బాలకిషన్%శ్రీ% పురుషోత్తం రెడ్డి శ్రీనివాస్ రెడ్డి తిప్పారం కనకయ్య ఉపేందర్ రెడ్డి గణపురం స్వామి కోట బాబు లక్ష్మాపురం కనకయ్య కోట బిక్షపతి పోదరి రాజు నీరుడి యాదగిరి తదితరులు పాల్గొన్నారు

# ఘనంగా సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జయంతి వేడుకలు



**శంకరపట్నం,ఆగస్టు 18(మనవార్త ప్రతినిధి నేరెళ్ల సంతోష్)** శంకరపట్నం మండల కేంద్రంలో ఆదివారం సర్వాయి పాపన్న గౌడ్ 374వ జయంతి సందర్భంగా గౌడ సంఘం ఆధ్వర్యంలో ఆయన చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడారు.. బడుగు బలహీన వర్గాల బహుజన విప్లవవీరుడు గోల్కొండ కోటపై మొట్టమొదటిసారిగా జెండా ఎగరవేసి బహుజన రాజ్యాన్ని నిర్మించిన వ్యక్తి సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ అని, 12 మందితో గెరిల్లా సైన్యాన్ని ఏర్పాటుచేసి 12వేల మంది సైన్యంగా మలిచిన దీరుడు అని అన్నారు. తెలంగాణ తొలి రాజు బహుజన రాజ్యాధికార పోరాట యోధుడు దొరల అరాచకాలను మొగలాయి దౌర్జన్యాలను ఎదిరించి తెలంగాణ ప్రాంతాన్ని కాపాడిన విప్లవ వీరుడు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ అని అలాంటి వ్యక్తి జయంతిని రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా నిర్వహించడం సంతోషంగా ఉందన్నారు.అదేవిధంగా అన్ని జిల్లా కేంద్రాల్లోను,మండల కేంద్రంలోనూ ప్రతి గ్రామంలోనూ ప్రభుత్వం అధికారికంగా నిర్వహించాలని ప్రభుత్వాన్ని కోరారు.ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి బత్తిని శ్రీనివాస్ గౌడ్,కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు గోపగోని బసవయ్య గౌడ్, కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి గట్టు తిరుపతి గౌడ్, గౌడ సంఘం మండల అధ్యక్షుడు గుర్రం శ్రీనివాస్,బీసీ సంఘం మండల అధ్యక్షుడు బొంగోని అభిలాష్, బొంగోని తిరుపతి, మొలంగూరి సధానందం,దుర్గం తిరుపతి, తాడిచెర్ల తిరుపతి,గొడిశాల ప్రవీణ్,బొంగోని శ్రావణ్,గట్టు శ్రీనివాస్,శ్రీకాంత్,వివిధ పార్టీల నాయకులు పాల్గొన్నారు.

# సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 374వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు




**గజ్వేల్ ఆగస్టు 18(మన వార్త ప్రతినిధి జీ మురళి)** సిద్దిపేట జిల్లా గజ్వేల్ లో శ్రీ శ్రీ సర్దార్ సర్వాయి పావన్న మహారాజ్ 374వ జయంతిని గజ్వేల్ లో గౌడ సంఘం అధ్యక్షుడు ఆధ్వర్యంలో లింగంగారి రాజా గౌడ్ ఘనంగ నిర్వహించారు ఈ కార్యక్రమంనీకీ మాజీ ఎమ్మెల్యే నర్సారెడ్డి ,మున్సిపల్ చైర్మన్ రాజమౌళి గుప్త ,పాల్గొనీ పాపన్న గారి విగ్రహానికి పూలమాలవేసి కొబ్బరికాయలు కొట్టి కేక్ కట్ చేసి సంబరాలు చేసుకున్నారు అనంతరం నర్సారెడ్డి , రాజమౌళి, బబ్బురి రజిత, అధ్యక్షుడు రాజా గౌడ్ మాట్లాడుతూ తొలి తెలుగు బహుజన చక్రవర్తి గౌడ జాతిరత్నం ఆవీరుడు చత్రపతికి సమకాలీనుడు మొగులయ్యలకు సింహ స్వప్నం నవాబులపై తిరగబడిన యోధుడు 30 రాజ్యాలను జయించిన ధీరుడు ఔరంగా జేబులు అడలెత్తించిన బహుజన వీరుడు పదివేల ఎకరాల పాంచిన భూదాత నమ్మకద్రోహి వల్ల ఆత్మబలిదానం బహుజన కులాల పోరాట యోధుడు తిరుగులేని విప్లవ వీరుడైన సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ ఏకకరణం చేతినొ రావాల్సిన పేరు గౌరవం గుర్తింపు దక్కలేదు మరాట యోధుడు చత్రపతి శివాజీకి నమకాలీనుడైన ఆయన గౌడులు సగర్వంగా చెప్పుకోనే చరిత్ర మరిచిన జాతి ముద్దుబిడ్డ పుట్టినరోజు సందర్భంగా 374వ జయంతి ఉత్సవాలను ఘనంగా జరుపుకోవడానికి సర్కార్ అధికారంగా ప్రకటించింది అందులో భాగంగా ఆదివారం బహుజన శ్రామిక రాజ్య స్థాపన కోసం గౌడ కుల పోరాట యోధునికి దక్కిన ఆ అరుదైన గౌరవాన్ని వేడుక గా గ్రామ గ్రామాన కీత కార్మికుల ఘనంగా జరుపుకుంటున్నామని గజ్వేల్ గౌడ సంఘం అధ్యక్షులు రాజ గౌడ్ తెలిపారు జాతిరత్నం జ్ఞాపకాలను నెమరు వేసుకోవడమే ఆ అమర పోరాట యోధుని అర్పించే నిజమైన నివాళులని సగర్వంగా చెప్పవచ్చు అన్నారు ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారిలో లింగంగారి అధ్యక్షుడు రాజా గౌడ్, గణేష్ గౌడ్, వెంకట్ గౌడ్, అశోక్ గౌడ్, బలరాం గౌడ్, రాజమల్లు గౌడ్, రమేష్ గౌడ్, బబ్బురి స్వామి గౌడ్, కాని గంటి సత్యనారాయణ గౌడ్, నక్క రేగొండ, నర్సింలు గౌడ్, తిరుపతి గౌడ్, అర్జున్ గౌడ్, స్వామి గౌడ్, నక్క రాములు గౌడ్, పి నాగేష్ గౌడ్, బి నర్సా గౌడ్, ఎల్ రాజా గౌడ్, గుర్రం దేవేందర్ గౌడ్, మల్లేశం గౌడ్, కృసారం రవి గౌడ్, కౌన్సిలర్ బబ్బురి రజిత గౌడ్, బబ్బూరి చంద్రం గౌడ్, రాయపోల్ రమేష్ గౌడ్ మరియు గీత కార్మికులు , గజ్వేల్ గౌడ్ సంఘం ,తదితరులు పాల్గొన్నారు.


# యువ డాక్టర్ పై హత్యాచారం చేసి,హత్య చేసిన దుండగులను కఠినంగా శిక్షించాలి..



**-దొగ్గలి శ్రీధర్ సమాచార హక్కు రాష్ట్ర అధ్యక్షులు.**

**కరీంనగర్, ఆగస్టు 18( మన వార్త ప్రతినిధి):** కోల్ కత్తా లో ఆర్ జి కే ఆర్ మెడికల్ కళాశాలలో యువ డాక్టర్ పై హత్యాచారం చేసి,హత్య చేసిన దుండగులను తక్షణమే కఠినంగా శిక్షించి, ఇటువంటి సంఘటనలు పునరావృతం కాకుండా కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వలు జాగ్రత్తగా వహించాలని సమాచార హక్కు రాష్ట్ర అధ్యక్షులు దొగ్గలి శ్రీధర్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఇలాంటి సంఘటనలు జరిగినప్పుడు మాత్రమే హడావుడిగా పర్యటనలు చేసి ఓదార్పు చేసి,చేతులు దులుపుకుంటున్నారని ఆరోపించారు.కఠినాతి కఠినమైన శిక్షలు రావాలని, ఫాస్ట్ ట్రాక్ కోర్టుల ద్వారా తక్షణమే న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.ఒక మెడికల్ కళాశాలలోనే ఇటువంటి సంఘటనలు జరిగితే సామాన్యులకు బయట తిరిగే మహిళలకు రక్షణ ఎక్కడ ఉంటుందని ప్రశ్నించారు. బేటి బచావో, బేటి పడావో అనేది ప్రచార నినాదం వరకే మిగిలిపోతుందని ఎద్దేవ చేశారు.కేంద్ర ప్రభుత్వం మహిళల పట్ల చిత్తశుద్ధి లేకుండా వ్యవహరిస్తుందని అన్నారు. రోజు,రోజుకు దేశంలో మహిళల పట్ల హత్యలు, అత్యాచారాలు, వేధింపులు ఎక్కువ అవుతున్నాయి వాటిని అరికట్టవలసిన కేంద్ర హోంశాఖ నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తుందని అన్నారు.తప్పు చేసిన వారిని కఠినంగా శిక్షిస్తే మరొకరు తప్పు చేయాలి అనే ఆలోచన వస్తేనే భయపడే విధంగా కఠినంగా శిక్షలు ఉండాలని అన్నారు.దేశంలో మహిళలకు భద్రత కల్పించడంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విఫలమవుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు.దేశంలో మహిళలపై అగత్యాలు హత్యాచారాలు జరగకుండా ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేయాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.మహిళలపై అగత్యాలు జరగడానికి ప్రధాన కారణం విచ్చలవిడిగా పోర్న్ వెబ్సైట్లు, గంజాయి,మద్యం ఏరులై పారడం, మహిళలని కార్పోరేట్ శక్తులు సరుకుగా చూపిస్తూ మహిళల విలువలను దిగజారుస్తున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. మహిళలపై అఘాయిత్యాలను అరికట్టవలసిన ప్రభుత్వాలు కార్పొరేట్ శక్తులకు ఊడిగం చేస్తూ మహిళల పట్ల వివక్షత కొనసాగిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు.

# భీమా నగదు అందజేత



**శంకరపట్నం,ఆగస్టు 18(మన వార్త ప్రతినిధి నేరెళ్ల సంతోష్)**

శంకరపట్నం మండలం తాడికల్ గ్రామంలో ఇటీవల రోడ్డు ప్రమాదంలో మరణించిన పూదరి శ్రీనివాస్ కుటుంబానికి శ్రీ వెంకటేశ్వర పురుషుల పొదుపు సంఘం సభ్యులు భీమా నగదును అందజేశారు.సామూహిక భీమా క్లైమ్-1 కింద 30 వేలు సామూహిక బీమా క్లెయిమ్-2 కింద 30 వేలు మొత్తం రూ.60 వేల రూపాయల నగదును శ్రీనివాస్ భార్య రేణుకకు ఆదివారం సంగం సభ్యులు అందజేశారు. ఈ కార్యక్రమంలో సంఘం అధ్యక్షులు నరహరి రాజిరెడ్డి, ఉపాధ్యక్షులు బత్తిని శ్రీనివాస్ గౌడ్,కార్యవర్గ సభ్యులు సర్వ శ్రీ, ఉప్పరి సంపత్, ఆడేపు ఎల్లయ్య, చామంతుల కుమార స్వామి, పూదరి మొగిలయ్య, బొమ్మ దేని చంద్రమౌళి, ఆరేపెల్లి ఓదెలు, కొత్త ఆనందరెడ్డి, పాంద్రాల శ్రీనివాస్, కో ఆప్షన్ సభ్యులు పోలు రమేష్, ఎండి రఫీ, మరియు గణకులు కొలిమి సారయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా సర్వాయి పాపన్న జయంతి వేడుకలు



**-సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ పర్యాటక కేంద్ర అభివృద్ధికి 4.70 కోట్ల నిధులు...**

**సైదాపూర్ ఆగస్టు 18(మన వార్త ప్రతినిధి రాజ్ కుమార్ కొరిమి)**

సైదాపూర్ మండలంలోని సర్వాయిపేట మహ్మదాపూర్ గ్రామాల నడుమ ఉన్న కొమ్ము గుట్ట పై సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహానికి హుస్నాబాద్ నియోజక వర్గ గౌడ కమిటీ చైర్మన్ మార్క అనిల్ కుమార్ గౌడ్ ఆధ్వర్యంలో నియోజక వర్గ నాయకులు,మండల నాయకులు పూల మాలలు వేసి నినాదాలు చేసి సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 374 వ జయంతి ని ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా వారు కొమ్ము గుట్ట వద్ద ఈత చెట్లను నాటారు.సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ ప్రాంతాల పర్యాటక కేంద్రాల అభివృద్ధి కోసం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మొదటి విడతగా 4.70కోట్ల నిధులు విడుదలకు సహకరించిన బిసి సంక్షేమ,రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ కి హుస్నాబాద్ నియోజక వర్గ గౌడ కమిటీ చైర్మన్ మార్క అనిల్ కుమార్ గౌడ్ నాయకులు హర్షం వ్యక్తం చేస్తూ,కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ మొఘలాయిల మీద తిరుగుబాటు చేసిన బహుజన వీరుడు సర్దార్ సర్వాయి పాపన్న అని,గోల్కొండ ను ఏలిన బహుజన వీరుడని,సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ చరిత్రను పాఠ్య పుస్తకాల్లో చేర్పించాలని,ప్రభుత్వం సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జయంతి,వర్ధంతి వేడుకలను అధికారికంగా నిర్వహించాలని కోరారు.ఇక్కడ నియోజక వర్గ గౌడ కమిటీ కార్యదర్శులు పచ్చిమట్ల శ్రీకాంత్ గౌడ్,గట్టు రాములు గౌడ్,బొంగొని శ్రీనివాస్ గౌడ్,పూదరి శ్రీనివాస్ గౌడ్, నాయకులు,మండల నాయకులు బొమ్మగాని రాజు,రాజు,పైడిమల్ల తిరుపతి, పైడిమల్ల రవీందర్,గోపగాని నవీన్,మామిడి తిరుపతి గౌడ్,మార్కు చంద్రయ్య, పచ్చిమట్ల రాధ, గైని అర్చన్,మహిళలు,నాయకులు,తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా సర్వాయి పాపన్న జయంతి వేడుకలు



**(గంభీరావుపేట ఆగస్టు 18 మన వార్త ప్రతినిధి)**

సర్దార్ సర్వాయి పాపన్న 374 వజయంతి సందర్భంగా సర్వాయి పాపన్న పూలమాలవేసి ఘనంగా వేడుకలు జరిపించుకోవడం జరిగింది మన గౌడ మండల అధ్యక్షుడు మరియు ఉపాధ్యక్షులు చేర్యాల వెంకటస్వామి నిమ్మల తిరుపతిసభ్యులందరూ ఏకధాటి ఉండి ఐక్య మద్యంగా ఉండాలని ఇందులో గౌడ పెద్దమనుషులు సంఘ బంగ్లా రాజు గుర్రపు నాగరాజు సుధాకర్ గొల్లపల్లి నాగరాజు శ్రీనివాస్ గౌడ్ వెంకట్ స్వామి గౌడ్ అరవింద్ సభ్యులు గౌడ యువజన సభ్యులు పాల్గొన్నారు.

# సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 374 వ జయంతి వేడుకలు..




**జమ్మికుంట, ఆగస్టు 18( మన వార్త ప్రతినిధి):**

జమ్మికుంట పట్టణంలోని మడిపల్లి క్రాస్ వద్ద ఏర్పాటుచేసిన సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 374వ జయంతిని పురస్కరించుకుని గౌడ జన హక్కుల పోరాట సమితి మోకు దెబ్బ కరీంనగర్ జిల్లా ప్రధాన కార్యదర్శి నాగపురి రాజు గౌడ్ ఆధ్వర్యంలో జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు.ముఖ్య అతిథులుగా జమ్మికుంట మున్సిపల్ చైర్మన్ తక్కల్లపల్లి రాజేశ్వరరావు వైస్ చైర్మన్ దేశిని స్వప్నకోటి హాజరై జమ్మికుంట పట్టణంలోని మడిపల్లి క్రాస్ వద్ద ఏర్పాటుచేసిన సర్దార్ సర్వాయి పాపన్న విగ్రహానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.అనంతరం కేక్ కట్ చేసి మిఠాయిలు పంచిపెట్టారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణలో శ్రమ దోపిడీ, దొరల జమీందారుల అరాచకాలను మొఘల్ చక్రవర్తులను ఎదిరించి బహుజనల అంటరాని కులాల, మరియు మత మైనారిటీల యొక్క రాజ్యస్థాపన చేసిన రణధీరుడు అని 30 సంవత్సరాలు తెలంగాణను పరిపాలించిన యోధుడు, 12 వేల మంది సైనికులను తయారుచేసి గోల్కొండ రాజధానిగా చేసుకొని బహుజన రాజ్యాధికార పరిమళాలను వెదజల్లిన రణధీరుడు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ అని కొనియాడారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ రాజేశ్వరరావు వైస్ చైర్మన్ స్వప్నకోటి కౌన్సిలర్లు పొనగంటి మల్లయ్య, బొంగుని వీరన్న, శ్రీపతి నరేష్, పొనగంటి సారంగం, మారపల్లి బిక్షపతి, దేశిని సదానందం,తెలంగాణ గౌడ జనహృ



పోరాట సమితి మూకుదెబ్బ రాష్ట్ర నాయకులు ఆరెల్లి మల్ల గౌడ్, నాగపురి ప్రభాకర్ గౌడ్, నాగపురి రమేష్ గౌడ్, పూదరి రేణుక శివకుమార్ గౌడ్, శ్రీపతి కృష్ణగౌడ్, ముక్కెర విజయ్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# నూతన వధూవరులను ఆశీర్వదించిన బండారు శ్రీకాంత్ రావు



**గజ్వేల్ ఆగస్టు 18(మన వార్త ప్రతినిధి జీ మురళి)**

సిద్దిపేట జిల్లా గజ్వేల్ పట్టణ కేంద్రంలో ఆదివారం బొల్లిబొత్తుల శ్రీనివాస్ కుమార్తె వివాహానికి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించిన టిపిసిసి అధికార ప్రతినిధి బండారు శ్రీకాంత్ రావు వారితో పాటు పిసిసి కార్యదర్శి నాయని యాదగిరి, గజ్వేల్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బయ్యారం మల్లారెడ్డి, ఎన్ ఎస్ యూ ఐ రాష్ట్ర కార్యదర్శి రాచకొండ ప్రశాంత్, సేవాదాళ్ పట్టణ అధ్యక్షులు క్యాసారం బాబా, రాజు గౌడ్,కాంగ్రెస్ నాయకులు,తదితరులు పాల్గొన్నారు.

# సర్దార్ పాపన్న గౌడ్ జన్మదిన వేడుకలలో

## భద్రాద్రి కొత్తగూడెం గౌడ సంఘం జిల్లా అధ్యక్షులు ఆకుల నాగేశ్వరావు గౌడ్...



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఆగస్టు 18( మన వార్త ప్రతినిధి )**

బొమ్మనపల్లి గ్రామంలో శ్రీ సర్దార్ సర్వాయి పాపన్న గౌడ జన్మదిన వేడుకలు పెద్ద ఎత్తున ఏర్పాటు చేయటం జరిగింది. ఈ యొక్క కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఇల్లందు శాసనసభ్యులు శ్రీ కోరం కనకయ్య బిజెపి జిల్లా నాయకులు ఆకుల నాగేశ్వరరావు గౌడ్ పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో సర్దార్ సర్వాయి పాపన్న గౌడ విగ్రహానికి పూలమాలవేసిఘనంగా నివాళులు అర్పించారు ఈ కార్యక్రమంలో బొమ్మనపల్లి గౌడ సంఘం అధ్యక్షులు నలమాసు శంకర్ గౌడ్, బుర్ర ధర్మయ్య గౌడ్ అధ్యక్షతన ఈ యొక్క కార్యక్రమం జరిపించబడింది. ఈ యొక్క కార్యక్రమంలో గౌడ సంఘం జిల్లా అధ్యక్షులు ఆకుల నాగేశ్వర రావు గౌడ ని గౌడ సంఘ నాయకులు సన్మాని చారు. ఈ కార్యక్రమంలో బ హుజన నాయకులు దోర్నాల విజయ మోహన్, యాసారపు నరసయ్య గౌడ్, బుర్ర మోహన్ రావు గౌడ్, యాసారపు రాజేందర్ గౌడ్, బండి శంకర్ గౌడ్, మొగల గాని శ్రీనివాస్ గౌడ్, వల్లల కృష్ణ గౌడ్, బండి రాజేష్ గౌడ్, యసారపు మహేష్ గౌడ్, మొగల గాని రాజు గౌడ్, నల్ల మాసు మల్లేశం గౌడ్, మధు గౌడ్, బొమ్మ గాని లింగయ్య గౌడ్, జిల్లా గౌడ నాయకులు మరియు బీసీ నాయకులు బంజర నాయకులు పాల్గొన్నారు

# రాఖీ పండగకు వెళ్తుండగా ఘోర ప్రమాదం 10 మంది మృతి



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఆగస్టు 18( మన వార్తా ప్రతినిధి )**

ఉత్తర్ ప్రదేశ్ రాష్ట్రంలో ఆదివారం ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. బులంద్‌షహర్ జిల్లా సాలెంపూర్ పోలీసు స్టేషన్ పరిధిలో బదౌన్ - మీరట్ హైవేపై ప్రైవేట్ ట్రావెల్స్ బస్సు, మరో మ్యాక్స్ ట్రక్కు వాహనం ఎదురెదురుగా వేగంగా వచ్చి ఒకదానినొ కటి బలంగా ఢీకొన్నాయి.

ప్రైవేటు ట్రావెల్స్ బస్సు ముందు వెళ్తున్న వాహనా న్ని ఓవర్ టేక్ చేసే క్రమంలో ఈ ప్రమాదం చోటుచేసు కుంది. ప్రస్తుతానికి అందు తున్న ప్రాథమిక సమాచా రం ప్రకారం ఈ దుర్ఘటనలో మొత్తం 10 మంది దుర్మర ణం చెందగా మరో 27 మంది తీవ్రంగా గాయపడి నట్టు తెలుస్తోంది. క్షతగాత్రులలో కొంతమంది ని అక్కడికి సమీపంలోని ప్రభుత్వాస్పత్రికి తరలించి చికిత్స అందిస్తుండగా పరిస్థితి విషమంగా ఉన్న వారిని మీరట్ ఆస్పత్రికి తరలించారు. మ్యాక్స్ వాహనంలో ప్రయా ణిస్తున్న వారు ఘాజియా బాద్‌లోని ఓ ప్రైవేటు కంపెనీలో పనిచేస్తోన్న ఉద్యోగులుగా తెలుస్తోంది. వీరంతా రాఖీ పండగ కోసం అలీఘడ్ సమీపంలోని తమ సొంత ఊర్లకు వెళ్లేందుకని బయల్దేరి వస్తున్న క్రమంలోనే ఊహించని విధంగా ఈ రోడ్డు ప్రమాదం జరిగింది. తెల్లవారితే రక్షా బంధన్ వేడుకలతో కళకళలాడా ల్సిన వారి ఇళ్లలో ఈ అనుకోని ప్రమాదం తీవ్ర విషాదాన్ని నింపింది. తమ సోదరులు పండగ కోసం ఇంటికి వస్తున్నారని ఆశగా ఎదురుచూస్తోన్న ఆ అక్కాచెల్లెళ్ల ఆశలను చిదిమేస్తూ వారి కడచూపు కోసం వేచిచూసేలా చేసింది. ఈ ఘటనపై సమాచారం అందుకున్న బులంద్ శహర్ జిల్లా కలెక్టర్ ప్రకాశ్ సింగ్, ఎస్‌ఎస్పీ, ఇతర ఉన్నతాధి కారులు హూటాహూటిన ఘటనాస్థలానికి చేరుకుని సహాయ చర్యలు చేపట్టారు. ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ ఈ దుర్ఘటనపై తీవ్ర విచారం వ్యక్తంచేశారు ఘటనా స్థలంలో పరిస్థితిని స్వయంగా సమీక్షించాల్సిం దిగా సూచిస్తూ ఆయన జారీచేసిన ఆదేశాల మేరకు తాను అక్కడికి వచ్చినట్టు జిల్లా కలెక్టర్ తెలిపారు.ప్రమాదం జరిగిన సమయం లో మ్యాక్స్ వాహనంలో 20 నుండి 22 మంది ఉన్నట్టు తెలుస్తోంది. ఈ వాహనంలో ప్రయాణిస్తున్న వారిలోనే 10 మంది ప్రాణాలు కోల్పోయినట్టు తెలుస్తుంది.

# గౌడ కులస్తుల సమక్షంలో సర్దార్ సర్వాయి పాపన్న 374 వ జయంతి వేడుకలు...



**ఆగస్ట్ 18 : ఇల్లందకుంట : ( మన వార్త ప్రతినిధి )**

కరీంనగర్ జిల్లా ఇల్లంతకుంట మండలంలో మండల అధ్యక్షులు మోటపోతుల దేవేందర్ గౌడ్, ఉపాధ్యక్షులు మోత్కూరి శ్రీనివాస్ గౌడ్, సమక్షంలో ముఖ్య అతిథులుగా ఖమ్మం జిల్లా కవ్వంపల్లి మండల అధ్యక్షులు రామకృష్ణ విచ్చేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో మాట్లాడుతూ సర్దార్ సర్వాయి పాపన్న 374 వ జయంతిని నిర్వహించడం మా గౌడ కులస్తుల సమక్షంలో జరుపుకుంటున్నందుకు సంతోషంగా ఉన్నదని తెలియజేశారు. సర్దార్ సర్వాయి పాపన్న చాలా దైర్యశాలి వంతుడు, ఎవరికీ కూడా తలవంచని వేక్తి సర్దార్ సర్వాయి పాపన్న, గోల్కొండ కోటపై జెండా ఎగరవేసిన గొప్ప వ్యక్తి అతనిని అందరం ఆదర్శంగా తీసుకొని ఉండాలని కోరారు.ఈ కార్యక్రమంలో మోటపోతుల శ్రీనివాస్ గౌడ్, పైడిపల్లి వీరస్వామి, గౌడ్ రావుల శివకుమార్, బొమ్మ మల్లయ్య, తిరుపతి, రావుల లక్ష్మణ్, శ్రీనివాస్ శంకర్ తిరుపతి ఐలయ్య మల్లేష్ రమేష్ రవీందర్ రాజు, బాలస్వామి తదితరులు పాల్గొన్నారు. అనంతరం వృద్ధాశ్రమానికి వెళ్లి వృద్ధులతో కలిసి కేక్ కట్ చేసి పండ్ల పంపిణీ చేయడం జరిగింది.

# సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ పర్యాటక కేంద్ర అభివృద్ధికి 4.70 కోట్ల నిధులు...



**-బిసి సంక్షేమ రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ .....**

**సైదాపూర్ ఆగస్టు 18(మన వార్త ప్రతినిధి రాజ్ కుమార్ కొరిమి)**

సైదాపూర్ మండలంలోని సర్వాయిపేట మహ్మదాపూర్ గ్రామాల నడుమ ఉన్న కొమ్ము గుట్ట పై సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహానికి హుస్నాబాద్ నియోజక వర్గ గౌడ కమిటీ చైర్మన్ మార్క అనిల్ కుమార్ గౌడ్ ఆధ్వర్యంలో నియోజక వర్గ నాయకులు,మండల నాయకులు పూల మాలలు వేసి నినాదాలు చేసి సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 374 వ జయంతి ని ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా వారు కొమ్ము గుట్ట వద్ద ఈత చెట్లను నాటారు.సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ ప్రాంతాల పర్యాటక కేంద్రాల అభివృద్ధి కోసం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మొదటి విడతగా 4.70కోట్ల నిధులు విడుదలకు సహకరించిన బిసి సంక్షేమ,రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ కి హుస్నాబాద్ నియోజక వర్గ గౌడ కమిటీ చైర్మన్ మార్క అనిల్ కుమార్ గౌడ్ నాయకులు హర్షం వ్యక్తం చేస్తూ,కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ మొఘలాయిల మీద తిరుగుబాటు చేసిన బహుజన వీరుడు సర్దార్ సర్వాయి పాపన్న అని,గోల్కొండ ను ఏలిన బహుజన వీరుడని,సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ చరిత్రను పాఠ్య పుస్తకాల్లో చేర్పించాలని,ప్రభుత్వం సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జయంతి,వర్ధంతి వేడుకలను అధికారికంగా నిర్వహించాలని కోరారు.ఇక్కడ నియోజక వర్గ గౌడ కమిటీ కార్యదర్శులు పచ్చిమట్ల శ్రీకాంత్ గౌడ్,గట్టు రాములు గౌడ్,బొంగొని శ్రీనివాస్ గౌడ్,పూదరి శ్రీనివాస్ గౌడ్, నాయకులు,మండల నాయకులు బొమ్మగాని రాజు,రాజు,పైడిమల్ల తిరుపతి, పైడిమల్ల రవీందర్,గోపగాని నవీన్,మామిడి తిరుపతి గౌడ్,మార్కు చంద్రయ్య, పచ్చిమట్ల రాధ, గైని అర్చన్,మహిళలు,నాయకులు,తదితరులు పాల్గొన్నారు.

# కలెక్టర్ ఆదేశాలు బేఖాతర్

-చక్రపురి కాలనీ పార్కు స్థలం కబ్జా...?

-పలుమార్లు ప్రజావాణిలో స్థానికుల ఫిర్యాదు ...

-అనుమతులు రద్దు చేయండి నిర్మాణంపై చర్యలు తీసుకోండి జిల్లా కలెక్టర్ ...

-పార్కులను పరిరక్షించడంలో విఫలమైన అమీన్పూర్ మున్సిపాలిటీ అధికారులు...?



పార్కు స్థలంలో వెలసిన నిర్మాణం......

**అమీన్పూర్ : ఆగస్టు 18 ( మన వార్త ప్రతినిధి )** అమీన్పూర్ మున్సిపాలిటీ పరిధిలోని చక్రపురి కాలనీ హుడా లేఅవుట్ లో ఉన్న పార్కు స్థలంలో వెలసిన నిర్మాణం విషయంలో తక్షణమే చర్యలు తీసుకోమని జిల్లా కలెక్టర్ ఆదేశాలు జారీ చేసినా స్థానిక మున్సిపాలిటీ అధికారులు మాత్రం నిమ్మకు నీరెత్తినట్టు వ్యవహరిస్తున్నారు, ఇచ్చిన అనుమతులు రద్దు చేసి పార్కు స్థలంలో వెలసిన నిర్మాణం పై చర్యలు చేపట్టమన్న కలెక్టర్ ఆదేశాలను తుంగలో తొక్కారు.కంచే చేను మేసిన చందంగా పార్కులు కబ్జా చేసి నిర్మాణాలు చేస్తున్న అక్రమార్కులతో అమీన్పూర్ అధికారులు కుమ్మక్కయ్యారని స్థానికుల వాదన, ఫిర్యాదులు ఇచ్చే కొలది నిర్మాణాలు వేగవంతం అవుతున్నాయని అక్రమ నిర్మాణదారులు పనులు సజావుగా కొనసాగిస్తున్నారని ఇదంతా కబ్జాదారులకు అమీన్పూర్ అధికారుల అండదండలేనని సర్వత్ర విమర్శలు వెల్లువెత్తుతున్నాయి, ఇప్పటికైనా అమీన్పూర్ మున్సిపాలిటీ అధికారులు పార్కులకు కబ్జా వ్యవహారాలపై వస్తున్న ఫిర్యాదులను పరిశీలన చేసి లే అవుట్ లలో పార్కులు ప్రజా అవసరాల కోసం వదిలిన ఖాళీ స్థలాలను పరిరక్షించాలని స్థానికులు కోరుకుంటున్నారు.



పిర్యాదు తరువాత రంగులు వేసి వేగవంతమైన నిర్మాణం...

## మైత్రి ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఆర్థిక సహాయం



**గజ్వేల్ ఆగస్టు 18(మన వార్త ప్రతినిధి జీ మురళి)** సిద్దిపేట జిల్లా కుకునూర్ పల్లి మండలం బోబాయిపల్లి గ్రామంలో తన చిన్ననాటి స్నేహితుడైన దేశేటి స్వామి అనారోగ్య కారణంగా మరణించడం జరిగింది ఆదివారం ఈ విషయం తెలుసుకున్న చిన్ననాటి పదవ తరగతి విద్యార్థులు ఏర్పాటు చేసిన మైత్రి ఫౌండేషన్ తరపున ఆర్థిక సాయం 15 వేల రూపాయలు అందించడం జరిగింది ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి మైత్రిఫౌండేషన్ అధ్యక్షులు రిప్పల స్వామి మాట్లాడుతూ తమ యొక్క స్నేహితుడిని కోల్పోవడం బాధాకరంగా ఉందని వివరించడం జరిగింది గతంలో ఎన్నో కార్యక్రమాలో తాను కూడా పాల్గొని తన మరణానికి కూడా ఇదే మైత్రిఫౌండేషన్ సహాయం చేయడంలో సభ్యుడైన స్వామి గారికి మా స్నేహితుల తరపున శ్రద్ధాంజలి తెలియజేయడం జరుగుతుంది ఈ కార్యక్రమంలో కోల వెంకటేష్ ,బోగుల శ్రీనివాస, తూమ్ మహేందర్, భూపాల్, కనుకయ్య, ప్రభాకర్, అశోక్, మహేశ్, కుమార స్వామి, రాజు తదితరులు పాల్గొన్నారు

## ద్విచక్ర వాహనాన్ని బస్సు ఢీకొని మహిళ మృతి



**జహీరాబాద్, ఆగష్టు 18 ( మన వార్త ప్రతినిధి):** ద్విచక్రవాహనాన్ని కర్ణాటక బస్సు ఢీకొన్న ప్రమాదంలో అల్లీపూర్ క్రిస్టియన్ కాలనీ నివాసి మొల్గేరి సువర్ణ (76), భర్త దేవిడ్ అనే పదవి విరమణ చెందిన ఉపాధ్యాయ మహిళ మృతి చెందింది. మృతురాలి కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం, మేస్త్రి బాబు ద్విచక్ర వాహనం పై సువర్ణ చర్చి కి వెళుతుండగా, అల్లిపూర్ దర్గా సమీపంలో ఎల్ఓసి పెట్రోల్ బంక్ ముందర కర్ణాటక డిపోకు చెందిన ఆర్టీసీ బస్సు వెనుక నుంచి వచ్చి మృతురాలు ఉన్న ద్విచక్ర వాహనాన్ని ఢీకొట్టడంతో బాబు మరియు సువర్ణ కింద పడ్డారు. బస్సు యొక్క ముందు టైరు సువర్ణ యొక్క తలపై నుండి పోవడంతో ఆమె అక్కడే మరణించింది. ఇట్టి సంఘటనపై మొల్గేరి సువర్ణ కుమారుడు భూషణ్ దీపక్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

## బహుజన తొలి రాజ్యాధికార పోరాటయోధుడు

### సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్...



**మంచిర్యాల్ ఆగస్ట్ 18 ( మన వార్త ప్రతినిధి)** అంబేద్కర్ విద్యార్థి సంఘం ఏ బి ఎస్ ఎఫ్ ఆధ్వర్యంలో ఘనంగా సర్వాయి పాపన్న 374 వ జయంతి సందర్భంగా తన విగ్రహానికి పూలమాల వేసి వేడుకలు నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఉమ్మడి అదిలాబాద్ జిల్లా అధ్యక్షులు మాజి లింగంపల్లి బీమేశు మాట్లాడుతూ సర్వాయి పాపన్న గౌడ్ సామాన్యుడిగా జన్మించి ఆధిపత్య కులాల అధికారాన్ని, బానిసత్వాన్ని ధిక్కరించి దళిత, బహుజనులను రాజ్యాధికారం వైపు నడిపిన తొలి బహుజన రాజు పాపన్న. పాపన్న తెలంగాణలో అనేక కోటలను నిర్మించి ఢిల్లీ సుల్తానులను, మొగలులను ఎదిరించారు. 17వ శతాబ్దానికి చెందిన బహుజన రాజుగా చరిత్ర పుటల్లోకి ఎక్కిన సర్వాయి పాపన్న ,తన జీవితం అందరికీ ఆదర్శమని ఎలాంటి పరిస్థితులు ఎదురైనా బడుగు బలహీన వర్గాల కోసం పాటుపడ్డారని భవిష్యత్తు తరాలకు సర్వాయి పాపన్న స్ఫూర్తి గాథలు తెలియజేయాలని వెల్లడించారు. ఈ కార్యక్రమం లో జిల్లా కార్యదర్శి కోలాపురి రవి,సంగం శ్రవణ్, భీమేష్,శేఖర్ తదితరులు పాల్గొన్నారు

## పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం..



**జమ్మికుంట, ఆగస్టు 18( మన వార్త ప్రతినిధి):** జమ్మికుంట పట్టణంలోని కాకతీయ హై స్కూల్ లో 2003-04 పూర్తి చేసుకున్న పూర్వ విద్యార్థులు 20 సంవత్సరాల తర్వాత పట్టణంలోని ఒక ఫంక్షన్ హాల్లో సమ్మేళనం అట్టహాసంగా నిర్వహించారు. ఈ సందర్భంగా 20 సంవత్సరాల తర్వాత కలుసుకున్న మిత్రులు గత స్మృతులు, చిలిపి చేష్టలను నెమరు వేసుకొని ఆనందం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమానికి కాకతీయ విద్యాసంస్థల చైర్మన్ సుధాకర్ రావు ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. అప్పుడు ఒక విద్యార్థి పేరు చెప్పగానే వాళ్ళ కుటుంబం అంతా గుర్తుకు వచ్చేదని, కానీ ఇప్పుడు ఆ పరిస్థితులు లేవని చెప్పారు. అనంతరం విద్యార్థులు ఉపాధ్యాయులను ఘనంగా సత్కరించారు.

## టెక్స్ టైల్ పార్క్ ఈ ప్రాంత ప్రజలకు చాలా అవసరం

### మంత్రి పొంగిలేటి శ్రీనివాస్ రెడ్డి....



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఆగస్టు 18 (మనవార్త ప్రతినిధి)**హన్మకొండ జిల్లా: ఉమ్మడి వరంగల్ జిల్లాలో మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి పర్యటించారు. ఈ సందర్భంగా పరకాల నియోజకవర్గ రివ్యూ మీటింగ్ లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ ప్రధానగా ముఖ్యమైన అంశాలు విశ్లేషించుకున్నా మని, పరకాలకు సంబంధిం చిన విషయంపై హైదరాబా దులో మాట్లాడనున్నా మన్నారు. టెక్స్ టైల్ పార్క్ ఈ ప్రాంత ప్రజలు ఎంతో ఉపయోగ పడుతుందని, టెక్స్ టైల్ పార్క్ విషయంలో గత ప్రభుత్వాలు మాటలకే పరిమితం చేసిందన్నారు మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి..గతంలో వరంగల్ కు వచ్చిన ముఖ్యమంత్రి టెక్స్ టైల్ పార్క్ ను ఈ దేశం లో కాదు, ప్రపంచ దేశంలకే రోల్ మోడల్ గా చేయాలని ఉందని, ముఖ్యమంత్రి కొరియా వెళ్లినపుడు%౼% టెక్స్ టైల్ పార్క్ గురించి అనేక విషయాలు మాట్లాడారన్నారు. రానున్న రోజుల్లో టెక్ టైల్ పార్క్ కి పెద్ద కంపెనీలు రావడానికి సుముఖంగా ఉన్నారని, ప్రజలు పక్షపతికిగా ఉండేది ఈ ప్రభుత్వమన్నారు మంత్రి పొంగులేటి. వైఎస్ జలయజ్ఞంలో భాగంగా, కొనేమాకుల రాబోయే కొద్ది రోజుల్లో తప్పకుండా ఓపెన్ చేస్తాం, ఆ ప్రాంత ప్రజలు ఉపయోగ పడుతుందని, నెల రోజుల్లో లోప్ నూతన హాస్పిటల్ మొదటి ఫ్లోర్ ప్రారంభించి, పాత హాస్పిటల్ షిఫ్ట్ చేస్తామన్నారు.అంతేకాకుండా..' మున్సిప ల్ పరిదిలో డ్రెయిన్, లోపం తో ప్రజలు ఇబ్బంది పడుతు న్నారు.. గత ప్రభుత్వం 4 కోట్ల తో మొక్కుబడి గా పనీ చేసింది%౼% పరకాల లో డ్రైయిన్ సమస్యలు లేకుండా చేస్తాం%౼% ప్రతి ఇంటి కి కొబ్బరి నీళ్ల ఇస్తామని చెప్పిన గత ప్రభుత్వం మిషన్ భగీరథ బాగోతం బయటపడింది అన్నారు.ప్రజలకు స్వచ్ఛమైన మంచి నీరు ఇవ్వాలని ఈ ప్రభుత్వం నిర్ణయం.. మాటలతో కాకుండా, ధనిక రాష్ట్రం అని కాకుండా, అభివృది, సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకుని పనిచేస్తున్నాం%౼% ప్రజలు కిచ్చిన రూపాయి నుంచి 2 లక్షలు వరకు రుణ మాఫీ చేసినం.ఇప్పటి వరకు 19 వేల కోట్లు రైతుల ఖాతా లో జమ అయ్యింది. ప్రధాన ప్రతి పక్షంగా ఉన్న నాయకులు కొంత మంది నీ రెచ్చగొడు తున్నరు. రానున్న రోజుల్లో అర్హులైన రైతులకు 12 వేల కోట్ల అందిస్తాంఇది ఇందిరమ్మ రాజ్యం ఎన్నికల ముందు జాబ్ క్యాలెండరు మాట ఇచ్చి నెరవేర్చుకున్నం, అసెంబ్లీ లో విడుదల చేసినం.మాటల తో కాకుండా మౌలిక వసతుల విషయంలో ఈ ప్రభుత్వం సదుపాయాలు అందిస్తుంది.' అని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి వ్యాఖ్యానించారు.

## ఎమ్మెల్సీ కోదండరాంకి శుభాకాంక్షలు తెలిపిన టీజేఎస్ నాయకురాలు స్రవంతి



**జమ్మికుంట, ఆగస్టు 18( మన వార్త ప్రతినిధి):** గవర్నర్ కోటా ఎమ్మెల్సీగా ఎన్నికైన ఆచార్య ప్రొఫెసర్ కోదండరాంని టీజేఎస్ నాయకురాలు అరికిల్ల స్రవంతి హైదరాబాద్లోని ఆయన నివాసం కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా స్రవంతి మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమ రథసారథి, సకలజనుల ఆశజ్యోతి ఆచార్య కోదండరాం సార్ ని గవర్నర్ కోటా ఎమ్మెల్సీ గా ఎన్నుకున్నందుకు కాంగ్రెస్ పార్టీ అధినాయకురాలు సోనియా గాంధీ,రాహుల్ గాంధీ,రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, రాష్ట్ర మంత్రి వర్గానికి కృతజ్ఞతలు తెలిపారు.తెలంగాణ ఏర్పాటు లో కీలక భూమిక పోషించిన కోదండరాం సార్ ని గత కెసిఆర్ ప్రభుత్వం కనీసం గుర్తింపు కూడా ఇవ్వలేదని,ఏ లక్ష్యం కోసమైతే తెలంగాణ ఏర్పడ్డదో ఆ ఆశయాలను తుంగలో తొక్కి పాలన చేస్తున్న కెసిఆర్ కి వ్యతిరేకంగా పోరాటం చేసిన తెలంగాణ ఉద్యమకారుడని కూడా చూడకుండా అనేక ఇబ్బందులకు గురిచేసిందని తెలిపారు. కానీ తెలంగాణని ఏర్పాటు చేసిన కాంగ్రెస్ పార్టీ తెలంగాణ ఏర్పడ్డ తరువాత మొదటిసారి అధికారంలోకి రాగానే ఉద్యమనాయకునికి ఎమ్మెల్సీ గా అవకాశం కల్పించి తెలంగాణ అభివృద్ధి కి బాటలు వేసింది. తెలంగాణలో గాడిన పడ్డ విద్యా వ్యవస్థ దారిలో పడాలంటే కోదండరాం సార్ కి మంత్రి వర్గంలో చోటు కల్పించి, విద్యాశాఖ మంత్రి గా అవకాశం కల్పించాలని రాష్ట్ర ప్రభుత్వానికి స్రవంతి విజ్ఞప్తి చేశారు.


## నార్నే నితిన్ హీరోగా చేసిన 'ఆయ్' సినిమాకు ప్రేక్షకుల ఆదరణ...

### ఫన్ ఎంటర్‌టైనర్‌గా రూపొందిన సినిమానే 'ఆయ్'...




ఒకప్పుడు సినిమాల పరంగా ప్రయోగాలు చేయడానికి పెద్దగా ఎవరూ సాహసించేవారు కాదు. కానీ, ఇప్పుడు ప్రేక్షకుల అభిరుచిలో మార్పులు వస్తుండడంతో కొత్త కొత్త కాన్సెప్టులతో వస్తున్నారు. ముఖ్యంగా పల్లెటూరి నేపథ్యంతో ఎన్నో చిత్రాలు వస్తున్నాయి. అలా ఇప్పుడు రూపొందిన మూవీనే 'ఆయ్'. ఎన్టీఆర్ బావమరిది నార్నే నితిన్ హీరోగా నటించిన ఈ చిత్రం ఇటీవలే విడుదలైంది. దీనికి ఆడియెన్స్ అదిరిపోయే రెస్పాన్స్ ఇవ్వడంతో కలెక్షన్లు పోటెత్తుతున్నాయి. మరి 'ఆయ్' సినిమా నాలుగు రోజుల్లో ఎంత కలెక్ట్ చేసిందో మీరే చూడండి!'ఆయ్' ఎన్టీఆర్ బావమరిది...నార్నే నితిన్ హీరోగా నటించిన తాజా సినిమానే 'ఆయ్'. కంచిపల్లి అంజిబాబు తెరకెక్కించిన ఈ సినిమాను జీఏ2 పిక్చర్స్ బ్యానర్‌పై అల్లు అరవింద్ సమర్పణలో బన్నీ వాస్, విద్య కప్పినీది నిర్మించారు. ఈ మూవీకి రామ్ మిరియాల మ్యూజిక్ ఇచ్చాడు. ఇందులో నయన్ సారిక హీరోయిన్‌గా నటించగా.. అంకిత్ కొయ్య, కృష్ణ చైతన్య, శ్రీవాణి తదితరులు కీలక పాత్రలను చేశారు.నితిన్ మూవీకి బిజినెస్ ఇలా...గోదావరి జిల్లా నేపథ్యంతో ఫన్ ఎంటర్‌టైనర్‌గా రూపొందిన సినిమానే 'ఆయ్'. ఈ మూవీ నుంచి వచ్చిన ప్రచార చిత్రాలు ఆకట్టుకోవడంతో దీనిపై అంచనాలు భారీగానే ఏర్పడ్డాయి. అందుకు తగ్గట్లుగానే ఈ క్రేజీ సినిమాను ప్రమోషన్ కూడా చేశారు. ఫలితంగా వరల్డ్ వైడ్‌గా అన్ని ఏరియాలూ కలుపుకుని ఈ సినిమా రూ. 3.25 కోట్లు మేర ప్రీ రిలీజ్ బిజినెస్ చేసుకుంది.మూడు రోజుల్లోనే అన్ని కోట్లు...కడుపుబ్బా నవ్వించే కామెడీ కథతో తెరకెక్కిన 'ఆయ్' సినిమాకు ఆరంభంలోనే పాజిటివ్ టాక్ లభించింది. అయినా ఈ సినిమాకు మొదటి రోజు మోస్తరు స్పందన వచ్చింది. కానీ, రెండో రోజు నుంచి ఇది భారీగా పుంజుకుంటూ దూసుకుపోతోంది. ఫలితంగా ఈ సినిమాకు మూడు రోజుల్లోనే ప్రపంచ వ్యాప్తంగా రూ. 2.70 కోట్లు షేర్, రూ. 4.75 కోట్లు గ్రాస్ వసూలు అయింది.4వ రోజు తెలుగులో భారీగానే..యంగ్ టైగర్ ఎన్టీఆర్ బావమరిది నార్నే నితిన్ హీరోగా చేసిన 'ఆయ్' సినిమాకు ప్రేక్షకుల ఆదరణ అంతకంతకూ పెరుగుతూనే ఉంటోంది. ఇలా 4వ రోజు స్పందన మరింతగా పెరిగింది. ముఖ్యంగా తెలుగు రాష్ట్రాల్లో ఈ చిత్రం రాణించింది. ఫలితంగా ఈ సినిమా ఆంధ్రప్రదేశ్, తెలంగాణలో కలిపి రూ. 1.00 కోట్లు షేర్ వసూలు చేసింది. వరల్డ్ వైడ్‌గా రూ. 1.10 కోట్లు రాబట్టింది.4 రోజులకు కలిపి ఎంతంటే...కంచిపల్లి అంజిబాబు దర్శకత్వంలో నార్నే నితిన్ హీరోగా చేసిన 'ఆయ్' సినిమాకు వరల్డ్ వైడ్‌గా భారీ రెస్పాన్స్ దక్కుతోంది. పెద్ద పెద్ద హీరోల సినిమాల నుంచి పోటీ ఉండడంతో తక్కువ థియేటర్లలోనే ఇది విడుదలైంది. అయినా అదిరిపోయే ప్రదర్శన చేస్తోంది. ఫలితంగా ఈ చిత్రం నాలుగు రోజుల్లోనే రూ. 3.80 కోట్లు షేర్, రూ. 7.20 కోట్లు గ్రాస్ వసూలు చేసింది.టార్గెట్ ఔట్.. లాభం ఇలా నార్నే నితిన్ హీరోగా నటించిన 'ఆయ్' మూవీ ప్రపంచ వ్యాప్తంగా అన్ని ఏరియాలను కలిపి రూ. 3.25 కోట్ల బిజినెస్ జరుపుకున్నట్లు ట్రేడ్ వర్గాలు వెల్లడించాయి. అంటే రూ. 3.50 కోట్లు షేర్ వస్తేనే ఈ సినిమా హిట్ స్టేటస్‌ను అందుకుంటుంది. అలాంటిది 4 రోజుల్లో దీనికి రూ. 3.80 కోట్లు షేర్ వచ్చింది. అంటే హిట్ స్టేటస్‌తో పాటు రూ. 30 లక్షలు లాభాలు కూడా వచ్చాయి. ఇక, వరుసగా రెండు హిట్లను అందుకుని నార్నే నితిన్ సరికొత్త రికార్డును నమోదు చేసుకున్నాడు.

## సస్పెన్స్ , థ్రిల్లింగ్ మూవీ క్యూజీ...



జాకీష్రాఫ్, సన్నీలియోన్, ప్రియమణి, సారా అర్జున్ ప్రధాన పాత్రల్లో నటిస్తున్న చిత్రం 'క్యూజీ'. స్వీయ నిర్మాణ దర్శకత్వంలో వివేక్ కుమార్ రూపొందించారు.గాయత్రి సురేష్ మరో నిర్మాత. ఈ సినిమాను రిషికేశ్వర్ ఫిల్మ్స్ ద్వారా ఎం.వేణుగోపాల్ తెలుగులో రిలీజ్ చేయబోతున్నారు. ఈ సందర్భంగా నిర్మాత ఎం.వేణుగోపాల్ మాట్లాడుతూ 'హెవీ కాంపిటీషన్‌లో తెలుగు రైట్స్‌ని పొందడం చాలా ఆనందంగా ఉంది. ఈ సినిమా టీజర్‌కు మంచి స్పందన సస్పెన్స్ , థ్రిల్లింగ్, యాక్షన్ అంశాలతో ఆకట్టుకుంటుంది. జాకీష్రాఫ్ యాక్టింగ్ హైలైట్‌గా నిలుస్తుంది. తెలుగులో గ్రాండ్‌గా రిలీజ్ చేయబోతున్నాం' అన్నారు. ఈ చిత్రానికి కెమెరా: అరుణ్ బాత్మనబన్, సంగీతం: డ్రమ్స్ శివమణి.